# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 23 - జూలై - 2025 : పేజీలు 8


## నూకాంబిక' సన్నిధిలో మంత్రి సవిత



**పెనుకొండ జులై 22 మనంన్యూస్ :** ఉత్తరాంధ్ర కల్పవల్లి, అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖమంత్రి ఎస్ సవిత మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి సవితకు ఆలయ అధికారులు, అర్చకులు మంగళ వాయిద్యాలతో

మిగతా 2లో

# భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించండి

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని అధికారులను స్పెషల్ చీఫ్ సెక్రటరీ , టూరిజం, కల్చర్ అజయ్ జైన్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం, పిజిఆర్ ఎస్ హాలు నందు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వ 100వ జయంతి వేడుకల నిర్వహణ సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తో కలసి ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, టూరిజం, కల్చర్ అజయ్ జైన్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అజయ్ జైన్ మాట్లాడుతూ..ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.




**పుట్టపర్తి, జులై 22 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు. రాష్ట్రం గర్వపడే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, రోజుకు కనీసం 10,000 మంది, ముఖ్యమైన రోజుల్లో గరిష్ఠంగా 60,000 నుండి 70,000 మందివరకు భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఈ మేరకు ఒకేసారి గరిష్టంగ ఎంత మంది భక్తులు రానున్నారో అంచనా వేసి అవసరమైన వసతులు కల్పించే దిశగా

మిగతా 2లో

- అక్టోబర్ 15 నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలి
- దేశ విదేశాల నుంచి ప్రముఖులు వచ్చే అవకాశం.. భద్రత, వసతులపై అధికారులు అప్రమత్తం
- స్పెషల్ చీఫ్ సెక్రటరీ , టూరిజం, కల్చర్ అజయ్ జైన్
- సత్యసాయి బాబా శతజయంతి వేడుకలకు జిల్లాలో ముమ్మర ఏర్పాట్లు
- అధికారులందరూ సంయుక్తంగా పనిచేసి బాబా జయంతి వేడుకలను విజయవంతం చేయండి
- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

# ధర్మవరం అభివృద్ధిలో కీలక మైలురాయి

- కేవీకే స్థాపనపై సాధ్యాసాధ్యాల నివేదికను పరిశీలించిన మంత్రి సత్య కుమార్ యాదవ్
- ధర్మవరం నియోజక వర్గంలోని రైతుల భవిష్యత్తు కోసం శాస్త్రీయ ముందడుగు
- రైతులకు విజ్ఞానం, శాస్త్రీయ మద్దతుయే మా ప్రభుత్వ లక్ష్యం
- రైతు ముందుకు నడవాలంటే విజ్ఞానం తోడవ్వాలి
- రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌యాదవ్

**అనంతపురం.జూలై 22 మనంన్యూస్ ప్రతినిధి:** ధర్మవరం నియోజక వర్గంలో ప్రతి పాదిత కృషి విజ్ఞాన కేంద్రం స్థాపనపై రూపొందించిన సాధ్యాసాధ్యాల నివేది కను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ అధికారులు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో అందజేశారు. ధర్మవరం ప్రాంతీయ వ్యవసాయ పరిస్థితులపై విశ్లేషణా త్మకంగా క్షేత్ర పరిశీలన చేసారు. సాంకేతికంగా సజావుగా కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయవచ్చని

మిగతా 2లో



# రానున్న నాలుగేళ్లలో రాప్తాడు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది

రానున్న నాలుగేళ్లలో రాప్తాడు మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం హంపాపురం గ్రామంలో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూల బొకేలు, పూలహారాలను తీసుకురావద్దని ఇప్పటికే ఎమ్మెల్యే కార్యాలయం విజ్ఞప్తి చేయగా.. గ్రామస్థులు వాటి స్థానంలో పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోట్ బుక్స్, పెన్నులు తీసుకొచ్చారు.



- పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకురావడమే లక్ష్యం.. ఎమ్మెల్యే పరిటాల సునీత
- హంపాపురంలో సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత
- పూల బొకేలు, పూలహారాల బదులు నోట్ బుక్స్ అందజేసిన నాయకులు
- గ్రామంలో రైతులకు సబ్సిడీ డ్రోన్ అందజేసిన ఎమ్మెల్యే సునీత



**అనంతపురం జూలై 22 మనంన్యూస్ :** వాటిని ఎమ్మెల్యే సునీతకు అందజేయగా స్థానిక పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో వ్యవసాయశాఖ ద్వారా అన్నదాత రైతు సేవా సంఘం వారికి 8లక్షల సబ్సిడీతో డ్రోన్‌నుఅందజేశారు. ఈకార్యక్రమంలో వ్యవ సాయశాఖ అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. డ్రోన్ ద్వారా పొలాలకు మందుల పిచికారి చేసే విధానాన్ని

మిగతా 2లో

# నైపుణ్య శక్తితో నూతన భారత్ వైపు

➲ స్కిల్ ఎన్‌ఎక్స్‌టి 2025 కార్యక్రమంలో అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం జులై 22 మనం బ్యూరో :** నైపుణ్య శక్తితో నూతన భారత్ వైపు పయనిస్తోందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం న్యూ ఢిల్లీలోని భారత్ మండపంలో స్కిల్ ఇండియా మిషన్ 10వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన భారత్ స్కిల్ ఎన్.ఎక్స్.టి 2025 కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమంలో తాను పాల్గొనడం తనకు ఎంతో గర్వంగా, స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ స్వతంత్ర మంత్రి జయంత్ చౌదరి,




మిగతా 2లో

## నూకాంబిక' సన్నిధిలో మంత్రి సవిత

ఘనస్వాగతంపలికారు. ఈసందర్భంగా మంత్రి సవిత నూకాంబిక ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మంత్రి సవితకు వేదమంత్రాలతో అర్చకులు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చిరంజీవులు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, గురువారం కార్పొరేషన్ చైర్మన్ మళ్లీ సురేంద్ర, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించండి




కార్యాచరణ రూపొందించాలి. భక్తులు స్థానికంగా, ఉమ్మడి జిల్లాలు, మన రాష్ట్రం నుండే కాకుండా బెంగళూరు, హైదరాబాద్ వంటి ఇతర నగరాల నుంచీ, దేశ, విదేశాల నుండి కూడా భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఇందుకు తగ్గట్లు రవాణా ఏర్పాట్లు, వసతుల కల్పన ముమ్మరంగా చేయాలన్నారు. అన్ని అభివృద్ధి పనులు అక్టోబర్ 15 నాటికే పూర్తవ్వాలి. అన్ని శాఖలూ తగిన ముందుచూపుతో పథకాలు చేపట్టి, సెప్టెంబర్ 30 నాటికి కనీసం 90 శాతం పనులను పూర్తిచేయాలి. అనంతరం మిగిలిన పనులు చివరివారంలోపుపూర్తిచేయాలన్నారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్లు, వీధిదీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలపైచర్యలుతీసుకోవాలన్నారు. పర్యావరణం పరిశుభ్రంగా ఉండేలా డస్ట్ బిన్లు, వ్యర్థాల నిర్వహణ, డ్రైనేజ్ వ్యవస్థలు కూడా సమర్ధవంతంగా ఏర్పాటు చేయాలన్నారు. వీటితో పాటు ఫుడ్ కౌంటర్లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, అదనపు సిబ్బంది నియామకం కూడా ముందుగానే పరిగణనలోకి తీసుకుని కేటాయించుకోవాలన్నారు. రవాణా దృష్ట్యా, బెంగళూరు నుంచి పుట్టపర్తికి వచ్చే రోడ్డు మార్గాలను గుంతలు లేకుండా అభివృద్ధి చేయాలి. ముఖ్యంగా పెనుకొండ - కొత్త చెరువు మార్గం, బ్రాహ్మణపల్లి %-% ఏనుముల పల్లి మార్గాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయాలన్నారు. . ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ ఉండేలా ఇంటర్నల్ రింగ్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ , పార్కింగ్ సౌకర్యాలు తగినంతగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ.. శ్రీ సత్యసాయి బాబా జయంతి కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే సమీక్షలు జరిపి అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. తమరి ఆదేశాల మేరకు సెక్యూరిటీ ప్లాన్‌ను సమగ్రంగా సిద్ధం చేస్తామన్నారు. భక్తుల రాకపోకలు, ముఖ్య ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పటిష్ఠమైన పహారా ఏర్పాట్లపై స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో అన్ని చర్యలు తీసుకుని ఈ ఉత్సవాలు దిగ్విజయం చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ...భద్రత పరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, అత్యవసర వాహనంతో పాటు సిసిటివి కెమెరాలు, బాడీ ఓన్ కెమెరాలు, డాగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. కమ్యూనికేషన్ కోసం రిపీటర్ స్టేషన్, పార్కింగ్ ప్రాంతాల్లో కెమెరాలు, సైన్‌బోర్డులు అమార్చుతామని, సెంట్రల్ కమాండ్ కంట్రోల్ నుండి క్విక్ రియాక్షన్ టీమ్‌లు క్షణక్షణం పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి పట్టణ సుందరీకరణతో పాటు ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.105 కోట్లు అంచనా వ్యయంతో డీపీఆర్‌ను ప్రభుత్వంకు పంపించినట్టు తెలిపారు. జయంతి వేడుకల నేపథ్యంలో అవసరమైన కార్యక్రమాలన్నింటికీ విస్తృత ప్రణాళికతో ముందుకు సాగనున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకల నిర్వహణకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలపై జేసి అభిషేక్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ట్రస్టు సభ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం అభివృద్ధిలో కీలక మైలురాయి

తెలిపే నివేదికను ప్రతినిధి బృందం స్వయంగా మంత్రిని కలిసి సమర్పించింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ కె. గోపాల్, రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు, విస్తరణ డైరెక్టర్ డాక్టర్ గోవిందరాజులు తదితర అధికారులు పాల్గొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రానికి సంబంధించిన శాస్త్రవేత్తలు కూడా హాజరై, ధర్మవరంలోని వ్యవసాయ పటిమ, ఉద్యాన వనాభివృద్ధికి సంబంధించిన వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, రైతులకు విజ్ఞానం, శాస్త్రీయ పద్ధతులు, సాధనాలు అందించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ధర్మవరం అభివృద్ధి పట్ల పూర్తిగా అంకిత భావంతో ఉన్న డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రతినిధుల బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారువారు చూపిన సమయబద్ధత, నిబద్ధత అభినందనీయమన్నారు. ధర్మవరం రైతులకు శిక్షణా కార్యక్రమాలు, శాస్త్రీయ సమాచార ప్రసారం, నూతన పద్ధతుల ఆవిష్కరణలలో కేవీకే కేంద్రం కీలక భూమిక పోషించనుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదిత కేంద్రం ధర్మవరం ప్రాంతీయ వ్యవసాయ అభివృద్ధికి శక్తివంతమైన అడ్డుగడిగా నిలుస్తుందని మంత్రి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## నైపుణ్య శక్తితో నూతన భారత్ వైపు

కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఐటీ శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద్, కేంద్ర ఈశాన్య ప్రాంత విద్యాభివృద్ధి సహాయ మంత్రి సుకాంత మజుందార్, ఫ్రాన్స్ రాయబారి థియెరి మాథూ, రాజ్యసభ సభ్యులు విక్రమ్‌జిత్ సింగ్ సహ్నీ, ఐటీ రంగానికి చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యువతను శిక్షణతో శక్తివం తులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలలో ఒక భాగంగా నిలవడం సంస్థకు గర్వకారణ మన్నారు. గత పదేళ్లుగా స్కిల్ ఇండియా మిషన్ లక్షలాది మంది యువతకు నైపుణ్యాలు అందించి, ఉద్యోగ అవకాశాలను పెంచి, ఆత్మనిర్భర భారత్ దిశగా ముందుకు నడిపిందన్నారు. ఈ కార్యక్రమంలో వికసిత్ భారత్ 2047 దిశగా మరిన్ని కీలక ప్రణాళికలు ప్రారంభించ బడ్డాయన్నారు. దేశం మొత్తంగా యువత శక్తిని నైపుణ్యంగా మలిచి, ఉపాధి కల్పన, ఆవిష్కరణలు, పరిశ్రమల భాగస్వామ్యాలు, అప్రెంటిషిప్ ప్రోగ్రాములు, గ్రామస్థాయి నుండి గ్లోబల్ స్థాయికి ఎదిగిన విజయ గాథలు ఈ కార్యక్రమంలో ప్రదర్శిం చబడ్డాయన్నారు. ఈ ఉద్యమం కేవలం శిక్షణ కాదని, ఇది భవిష్యత్ భారతానికి పునాదియని అన్నారు. యువతకు నైపుణ్యం కల్పించడమే దేశాభివృద్ధికి బలమైన ఆయుధమన్నారు.. నైపుణ్యం కలిగిన యువతే నూతన భారత నిర్మాణానికి ముఖ్య ఆధారమని ఎంపీ పేర్కొన్నారు.



## రానున్న నాలుగేళ్లలో రాప్తాడు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది



ఎమ్మెల్యే సమక్షంలో రైతులకు వివరించారు. అనంతరం 50లక్షలఎన్ఆర్ఈజీఎస్, మండల, పంచాయతీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఆమె గ్రామంలో ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఏడాది కాలంలో ఒక్కో ఇంట్లో ఎంత లబ్ధి జరిగిందన్నది వివరించారు. ఈ ఒక్క గ్రామంలో గతంలో 1 కోటి నిధులతో బీసీ హాస్టల్ భవనం, 1.50కోట్లతో సీసీ రోడ్లు, ఈ సంవత్సరం 9 లక్షల 20 వేలతో గోకులం షెడ్లు, 28 మందికి 26 లక్షలు 36 వేలతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అంద జేసినట్టు చెప్పారు. డ్వాక్రా మహిళా సంఘాలకు 11 కోట్లు 45 లక్షలు రుణాలు ఇచ్చామన్నారు. రాప్తాడుమండలంలో 12కోట్లతో రోడ్ల నిర్మాణాలు, 6,163మందికిసంవత్సరానికి 35 కోట్ల 47లక్షలు పింఛన్ల రూపంలో అంద జేసినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద 33 మందికి 24లక్షలు, 6,696 గృహాలకు కొళాయి కనెక్షన్లకు 1 కోట్ల 22 లక్షలు కేటాయించినట్టు చెప్పారు. తల్లికి వందనం 5,017 మందికి 6 కోట్ల 52 లక్షలు అందిందన్నారు. 12,539 రేషన్ కార్డులు, 4 కోట్ల 52 లక్షలు ఉపాధి హామీ నిధులు ఇచ్చార న్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు 27 కోట్ల 35 లక్షలు ఇచ్చారన్నారు. 6కోట్లతో కొత్త విద్యుత్ సబ్



స్టేషన్ నిర్మాణాలు చేపట్టినట్టు చెప్పారు. ఏడాది కాలంలోనే ఇన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని.. రానున్న నాలుగేళ్లలో ఇంకా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చూస్తారన్నారు. ముఖ్యంగా రాప్తాడులో ఇప్పటికే జాకీ పరిశ్రమను వైసీపీ నాయకులు కమీషన్ల కోసం వెళ్ల గొట్టారన్నారు. అందుకే ఆ పరిశ్రమ స్థానంలో రేమాండ్స్ పరిశ్రమను తీసుకొచ్చామన్నారు. ఇలాంటి పరిశ్రమలు మరిన్ని తీసుకొస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు. అనంతరం గ్రామస్తులు గ్రామంలో నుంచి చిగిచెర్ల - ధర్మవరం లింక్ వరకు ఉన్న మట్టి రోడ్డు స్థానంలో తారు రోడ్డు వేయించమని విజ్ఞప్తి చేయగా త్వరలోనే తారు రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు.

## నాటు సారా పూర్తి నిర్మూలనకు చర్యలు చేపట్టండి



**పుట్టపర్తి జులై 22 మనంన్యూస్ :** ఉమ్మడి జిల్లాలో నాటు సారా పూర్తిస్థాయి నిర్మూలనకు చర్యలు చేపట్టాలని ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నాగమద్దయ్య , మంగళవారం పుట్టపర్తి లోని ఎక్సైజు సూపరింటెండెంట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాటు సారా నిర్మూలన కార్యక్రమం నవోదయం 2.0 పై సూక్ష్మంగా సమీక్షించారు, పుట్టపర్తి జిల్లాలో 53 నాటు సారా ప్రభావిత గ్రామాల్లో 52 గ్రామాలు ఇప్పటికే నాటు సారా రహిత గ్రామాలుగా ప్రకటించబడ్డాయనీ. మిగిలిన ఒక్క గ్రామమైన నారసింపల్లి తాండ ను ఈ నెలాకారులోపు పెండింగ్ లో ఉన్న అరెస్టులను మరియు బైండోవర్లు లను పూర్తిచేయాలని నాటు సారా రహిత గ్రామముగా చేయాలని ఆదేశించారు. మిగిలిన అన్ని స్టేషన్లలో గ్రామాలలో పాత ముద్దాయిల పై నిఘా ఉంచి నిరంతర దాడులు చేసి నాటు సారాయి నిర్మూలనకు వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాటు సారా కేసులో అరెస్టు కావాల్సిన ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాల్సిందిగా సూచించారు .ఇప్పటికే నాటు సారా రహిత గ్రామాలుగా ప్రకటించబడ్డ గ్రామాల్లో నిరంతర నిఘా పెట్టాలని మళ్ళీ నాటుసారా నేరాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ గోవింద నాయక్ ,అసిస్టెంట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహులు మరియు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ పాల్గొన్నారు. మరియు 2021 సంవత్సరములో నమోదు చేయబడిన క్రైమ్ నెంబర్ 36/2021 కేసులో కర్ణాటక మద్యం పాకెట్స్ తో పట్టుబడినటువంటి పెడ బల్లి గ్రామానికి చెందిన వదిత్య లక్ష్మి బాయి, భర్త పేరు గోవింద్ నాయక్ ముద్దాయి పై నేరము రుజువు కావడం తో రాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జ్ పుట్టపర్తి సదరు ముద్దాయికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు రెండు లక్షల రూపాయలు అపరాధ రుసుము విధించడం అయినది. రెండు లక్షల రూపాయలు చెల్లించని పక్షంలో మరొక నెల కారాగారం శిక్షణ అనుభవించాల్సిందిగా తీర్పును వెలువరించినారు ఇందు సాక్షులైన ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ పల్లా గోపాల్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ నాగభూషణం, పెడబల్లి మహిళా పోలీస్ ప్రియాంక సరైన సాక్ష్యం చెప్పడం వల్లపై ముద్దాయికి శిక్ష విధించడం అయినది. ఈ విషయాన్నీ పుట్టపర్తి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపినారు.

# వంద శాతం అక్షరాస్యత సాధించండి

- ఉల్లాస్ చైతన్యం..గడప గడపకు విద్య
- 2025-26 సంవత్సరానికి మన జిల్లాకు 93,886 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులు గా తీర్చిదిద్దడమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**పుట్టపర్తి, జూలై 22 మనం న్యూస్ :** వంద శాతం అక్షరాస్యతే లక్ష్యం ఉల్లాస్ చైతన్యంతో గడపగడపకూ విద్య" ను అందించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధ్యక్షతన.. జిల్లాలో రెండవ విడత "ఉల్లాస్" కార్యక్రమం నిర్వహణపై.. జిల్లా స్థాయి కమిటీ కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే "ఉల్లాస్" కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి శ్రీ సత్యసాయి జిల్లాలో 15,954 మంది వయోజన నిరక్షరాస్యులను లక్ష్యంగా పెట్టుకుని అమలైన అక్షరాస్యత కార్యక్రమం విజయవంతమైందన్నారు. 1,595 మంది స్వచ్ఛంద ఉపాధ్యాయుల సహకారంతో బోధనా తరగతులు నిర్వహించబడి మొత్తం 13,985 మంది పరీక్షలకు హాజరుకాగా, 13,731 మంది (98శాతం) విజయవంతంగా ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇప్పటికే సాధించిన ఈ పురోగతిపై , రాష్ట్ర ప్రభుత్వం "అక్షర ఆంధ్ర" అనే ప్రత్యేక అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని ద్వారా 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం వయోజన జనాభా కార్యాచరణాత్మక అక్షరాస్యతను పొందేలా చేయడం లక్ష్యంగా నిర్ణయించిదన్నారు. 2025-26 సంవత్సరానికి మన శ్రీ సత్యసాయి జిల్లాకు 93,886 మంది నిరక్షరాస్యులను లక్ష్యంగా నిర్ణయించి బోధనా తరగతులు నిర్వహించాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు, పురుషులకు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం, డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ లక్ష్య సాధనలో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, డ్వామా (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ) జిల్లా ప్రణాళిక శాఖ, మేప్మా వంటి సంస్థల సహకారం కీలకం కానుందని, ముఖ్యంగా, నిరక్షరాస్యులను గుర్తించి వారికి స్వచ్ఛందంగా బోధించేందుకు ఉపాధ్యాయులను ఎంపిక చేసి, వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. కార్యాచరణ ప్రణాళిక..ఆగస్టు 7: అక్షరాస్యత కేంద్రాల ప్రారంభం..ఫిబ్రవరి 2026: బోధనా తరగతుల ముగింపు,మార్చి 2026: అక్షరాస్యత పరీక్షలు నిర్వహణ,జూలై 26లోపు: ఒక్కో వాలంటీర్ ఉపాధ్యాయునికి 10 మంది నిరక్షరాస్యులు జత చేసి, సమగ్ర నివేదికలు సమర్పించాలి. ప్రతి నిరక్షరాస్యునికి రెండు పాఠ్య పుస్తకాలు, దృశ్య-శ్రవణ శిక్షణ వీడియోలు ఉచితంగా అందుబాటులోకి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ డిడి యస్. వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ శివశంకర్, డ్వామ విజయప్రసాద్, ఐసీడీఎస్ పీడీలు శ్రీదేవి,డీ ఈ ఓ కిష్టప్ప, జి ఏ స డ బ్లూ ఎస్ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, స.పౌ.శాఖఅసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా నోడల్ అధికారి ఈ. జనార్ధన్ గౌడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శిగా బోయ తిప్పే స్వామి అభినందనలు తెలియజేసిన నాయకులు



**కళ్యాణదుర్గం జులై 22 మనంన్యూస్ :** వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శిగా బి తిప్పేస్వామి నియమితులయ్యారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలోని ఆయన నివాసంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కలిసి శాలువాలు కప్పి శుభాకాంక్షలుఅభినందనలుతెలియజేశారుపార్టీ ఆవిర్భావం నుంచి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోక్రియాశీలకంగావ్యవహరిస్తూపార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేసిన బి తిప్పేస్వామిని పలువురు నాయకులు అభినందించారు. జగన్ మోహన్‌రెడ్డి తనపై ఎంతో నమ్మకం ఉంచి అప్పగించిన రాష్ట్ర స్థాయి బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని బి తిప్పేస్వామి తెలిపారు. కళ్యాణ దుర్గం నియోజకవర్గ నేతలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్యకి వైయస్సార్సీపి నాయకులకు కార్యకర్తలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తలారి రాజ్ కుమార్ వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణపురం వెంకటేశులు జిల్లా అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు ఎంపీపీ ఆంజనేయులు వైసీపీ నాయకులు కిరీటి యాదవ్ ఆటో అంజి బోరంపల్లి కృష్ణారెడ్డి కౌన్సిలర్లు పరమేశ్వరప్ప మల్లికార్జునపల్లి దోణ తిమ్మప్ప మల్లి జాకీర్ బాబా తలారి వంశీ తదితరులు పాల్గొన్నారు

# కూటమి అరాచకపాలన గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి

సమిష్టి కృషితో పార్టీను బలోపేతం చేయండి - నార్పల సత్యనారాయణ రెడ్డి కు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత సూచన



**అనంతపురం, జులై 22 క్రైమ్ మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం అరాచకాలు రోజు రోజుకూ మితిమీరి పోతున్నాయని, వైయస్సార్ సీపీ కీలక నేతలను టార్గెట్ చేస్తూ అక్రమకేసులు, అక్రమ అరెస్ట్ లు చేస్తూ కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ వైఎస్ ఆర్‌సీపీ ను బలోపేతం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నాయకులకు సూచించారు. వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన నార్పల సత్యనారాయణ రెడ్డి పెద్దఎత్తున పార్టీ శ్రేణులతో వచ్చి అనంతను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఏడాది వ్యవధిలోనే ప్రభుత్వం తీవ్రమైన ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందని తెలిపారు. వైఎస్ జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను ప్రజలకు వివరించి చైతన్యవంతుల్ని చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకెళ్లాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండాన్యాయంజరుగుతుందన్నారు. పదవులు అందుకున్నవారంతాసమన్వయంగా పని చేయాలని,మరోసారివైసీపీనిఅధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని సూచించారు.

# క్యాషియర్ సీతారామి రెడ్డి బదిలీ



**సింగనమల జులై 22 మనంన్యూస్ :** సింగనమల మండలం ,తరిమెల ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న క్యాషియర్ సీతారామిరెడ్డి బదిలీపై నార్పలకు వెళ్లడంతో ఆయన స్థానంలో నాగలక్ష్మి భాయ్, తెలంగాణ నుండి బదిలీపై తరిమెల ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ వచ్చారు క్యాషియర్ సీతారాం రెడ్డికి మంగళవారం బ్యాంకు మేనేజర్ మురళి , ఫీల్డ్ఆఫీసర్ గురివిరెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఆయన సేవలను పలువురు కొనేయాడుతూ దాదాపు ఆరు సంవత్సరాలు బ్యాంకులో సేవలు అందించి అందరికీ మంచి సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారని, బ్యాంక్ అభివృద్ధి కోసం ఖాతాదారుల శ్రేయస్ కోసం, నిరంతరం శ్రమిస్తూ ఖాతాదారులే బ్యాంకుకు డిపాజిట్ అన్న విధంగా సూక్తిని నింపుతూ మంచి సేవలు అందించారని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందిసమీర్ , నిఖిల్, తదితరులు పాల్గొన్నారు

# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌లో ఏర్పాట్లను పూర్తి చేయాలి



**అనంతపురం, కలెక్టరేట్ జులై 22 మనంన్యూస్ :** జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సెంటర్ అతి త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని విధాలా ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్, రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ డైరెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్‌తో కలిసి అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు జరిగిన పనుల గురించి సమీక్షించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. దీనికై అవసరమైన మేరకు అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బిల్డింగ్ సెంటర్ పరిసరాలను ను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏవైనా పెండింగ్ పనులు ఉంటే పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకు ముందు సెంటర్ లో ఇప్పటివరకు జరిగిన పనుల నాణ్యతనుపరిశీలించారు. అలాగే విద్యార్థుల తరగతి గదులు, కాన్ఫరెన్స్ హాల్, ఇతర గదులను పరిశీలించారు. సెంటర్‌లో అవసరమైన మేరక ౹మౌలిక సదుపాయాలతో పాటు ఇన్ఫాస్ట్రక్చర్ ను ఏర్పాటు చేయాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే బోర్డు సమావేశం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, టాస్క్ ఫోర్స్ బృందంతో ఎంఎస్ ఎం ఈ సమావేశం నిర్వహణ నుజిల్లాపరిశ్రమల శాఖ, గ్రామ వార్డు సచివాలయ సమన్వయకర్త తదితర అధికారులతో సమన్వయం చేసుకోవాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఓ.ఎస్.డి దీప్తి, ఆర్.అండ్.బి. ఎస్.ఈ మురళీకృష్ణ, డిఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఉద్యాన శాఖ డిడి ఉమాదేవి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ఆర్.అండ్.బి జెఈ బాల కాటమయ్య, హార్టికల్చర్ అధికారి రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే పర్యటన



**ఆత్మకూరు జూలై 22 మనంన్యూస్ :** మండలకేంద్రంఆత్మకూరులోబుధవారం రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యటిస్తున్నట్లు ఆత్మకూరు మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు తెలిపారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా గ్రామానికి విచ్చేస్తున్నట్లు తెలిపారు గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు అలాగే ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు కార్యక్ర మానికి గ్రామ ప్రజలు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరుకావాలనిపేర్కొన్నారు.

# చౌక ధాన్య డిపో డీలర్‌పై చర్యలు తీసుకోండి

**ఓడి చెరువు, జులై 22, మనం న్యూస్ :** కొండకుమర్ల పంచాయతీ పరిధిలోని షాప్ నెంబర్ 29 లో లబ్ధిదారులకు రేషన్ సరుకులు సక్రమంగా ఇవ్వని డీలర్ పై చర్యలు తీసుకోవాలని మంగళవారం తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా నాగేంద్ర ప్రసాద్, కవిత, గంగాద్రి తదితరులు మాట్లాడుతూ షాప్ నెంబర్ 29 లో డీలర్ సరిగా నిత్యవసర వస్తువులుపంపిణీచేయలేదని వాపోయారు ఉదయం 8 గంటలకే తెరవాల్సిన షాపుని మధ్యాహ్నం 12 గంటల పైన తెలు స్తున్నట్టు ఆరోపించారు. కార్డుదారులకు రేషన్ బియ్యం తూకల్లో భారీగా కోత విధించడమే చక్కెర అరకిలో 20 రూపాయలతో వికరిస్తున్నాడని ఆరోపిం చారు. అక్రమాలకు పాల్పడుతున్న డీలర్పై చర్యలు చేపట్టి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు.



# ఘనంగా పలు గ్రామాలలో మారమ్మ దేవత అమ్మవారికి జ్యోతుల ఉత్సవాలు



**అగళి,జులై 22 మనంన్యూస్:** మండల పరిధిలోని రామాపురం, అగళి,ఎంఎం పాళ్యం, ఆలూడి, తదితర గ్రామాలలో మంగళవారం మారమ్మ దేవత జ్యోతుల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ ఉత్సవాలలో బాగంగా ఆశాఢ మాసం చివరి మంగళవారం అమ్మవారికి మహిళలు ఉపవాస దీక్షలతో భక్తిశ్రద్ధలతో బియ్యప్పిండిచలిమిడితోచేసిన జ్యోతులను పురవీధుల గుండా మోసుకెళ్ళి అమ్మవారికి అర్పించి మొక్కుబడులు తీర్చుకోవడంజరిగింది. ఇలా చేయడం వల్ల కోరిన కోరికలు నెరవేరుతాయని, గ్రామాలకు మంచి జరిగి ప్రజలు సుఖశాంతులతో ఉంటారని ప్రగాఢ నమ్మకం. ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆధ్వర్యం లో అభిషేకాలు అర్చనలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేయడం జరిగింది, ఇలా సంవత్సరానికి ఒకసారి మూడు సంవత్సరాల ఒకసారి ఐదు సంవత్సరాలకు ఒకసారి అయినా అమ్మవారికి జ్యోతుల మహోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ,దీంతో గ్రామాలలో జాతరలా సందడి నెలకొంది. వచ్చిన బంధువులు అతిథులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ జ్యోతుల మహోత్సవంలో మండలంలోని గ్రామాల ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా 73వ పీరావలి ఉరుష్



**కణేకల్ జూలై 22 మనంన్యూస్** : మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మండలం లోని యర్రగుంట గ్రామ పీరావలి దర్గా 73 వ ఉరుష్ ఘనంగా ఆ దర్గా ఆలయ ధర్మ కర్త పూల రంగప్ప, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మొదలయి మంగళవారం నాటికి ముగిసాయి. ఇక పూర్తి వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలోని పీరావలి దర్గా 73 వ ఊరుష ఉత్సవాలు ఆదివారం రాత్రి గంధం, సోమవారం స్వామి వారికి మొక్కు బొడులు, (చక్కర, డబ్బులు తులాభారం) వంటి వాటిని సమర్పించి దర్శించుకున్నారు. దర్గాను ఎక్కువ సంఖ్య లో హిందువులే దర్శిస్తుంటారు. ఊరుస్ ఉత్సవంలో మొదటి రోజు అయిన ఆదివారం రాత్రి కాశీమ్ సాబ్ ఇంటి నుండి సంప్రదాయబద్దంగా గంధం, పూలమాలతో పురావీధుల గుండా దర్గా కు చేరుకొని ఖవ్వాలి నిర్వహించి స్వామి వారికి సమర్పించారు. సోమవారం భక్తులు మతసామారశ్యానికి అతీతంగా పెద్ద ఎత్తున దర్గాను సందర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు. మంగళవారం ఉదయం స్వామి వారి గుర్రం ఆ గ్రామంలోని పురా వీధుల గుండా ఊరేగించారు. ఈనేపథ్యంలోభక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ పెద్దలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎన్ఆర్ఐ ఇంటర్నేషనల్'లో రహదారి భద్రతపై అవగాహన

ముఖ్య అతిథిగా హాజరైన ఆర్టీవో సునీల్ ▪ విద్యతోపాటు సామాజిక స్పృహ అవసరం : 'ఎన్ఆర్ఐ ఇంటర్నేషనల్' ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి

**అనంతపురం జూలై 22 మనం న్యూస్ :** సామాజిక బాధ్యత మరియు విద్యార్థుల అవగాహనపట్లనిబద్ధతలోభాగంగా, ఎన్ఆర్ఐ ఇంటర్నేషనల్ జూనియర్ కళాశాల క్యాంపస్‌లో మంగళవారం జాతీయ రహదారి భద్రతా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, ట్రాఫిక్ నియమాలు, సురక్షితమైన డ్రైవింగ్ యొక్క



ప్రాముఖ్యత మరియు బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తన గురించి యువతకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమానికి విశిష్ట ముఖ్య అతిథులుగా ప్రాంతీయ రవాణా అధికారి (ఆర్టీవో) సునీల్, ఎన్ఆర్ఐ విద్యా సంస్థల చైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి హాజరు అయ్యారు. కార్యక్రమంలో ఇంటరాక్టివ్ సెషన్‌లు, భద్రతా ప్రదర్శనలు మరియు అవగాహన కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు చురుగ్గా పాల్గొని, బాధ్యతాయుతమైన రోడ్డు వినియోగదారులుగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు. ఆర్‌టీఓ సునీల్ మాట్లాడుతూ యువతే మన దేశ భవిష్యత్తు అని, బాధ్యతాయుతమైన పౌరులను నిర్మించేందుకు చిన్న వయస్సులోనే రోడ్డు భద్రతపై అవగాహన ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ, "ఎన్ఆర్ఐలో, విద్య పుస్తకాలకు మించినదని మేము నమ్ముతున్నాము.



ఇటువంటి కార్యక్రమాలు మా విద్యార్థులలో పౌర స్పృహ సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయి." అని తెలపడం జరిగింది. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ దివ్యా రెడ్డి, ఎం. డి వెన్నపూస చంటి రెడ్డి, అనూష, డైరెక్టర్ శైలజ, నవీన, ప్రిన్సిపాళ్ళు అంబికా రెడ్డి, హర్షవర్ధిని, అపర్ణ, విద్యారెడ్డి, ప్రశాంత్ నాయక్, వైస్ ప్రిన్సిపాళ్ళు కవిత, ప్రశాంతి, మల్లికా, సుష్మిన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మడకశిర ప్రాంత ప్రజలకు మూడు శ్రీ ఆంజనేయ స్వామిల దర్శన భాగ్యం

– ఆర్టీసీ మడకశిర డిపోనుంచి ప్రత్యేక బస్ సర్వీసులు – డిపో మేనేజర్ రంగా బాష్యం



మడకశిర,జులై 22,మనంన్యూస్: మడకశిర నియోజక వర్గంలోని ప్రజలకు ముఖ్యంగా శ్రీ హనుమాన్ భక్తులకు ఏపీఎస్ఆర్టీసీ మడకశిర డిపోనుంచి శ్రావణ మాసం సందర్భంగా మూడు శ్రీ ఆంజనేయ స్వామి లను దర్శించుకునేందుకు ప్రత్యేక ఆర్టీసీ బస్ సర్వీస్ లను ప్రారంభించనున్నట్లు మడకశిర డిపో మేనేజర్ రంగా బాష్యం తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ శ్రావణ మాసం సందర్భంగా హనుమాన్ దర్శన్ లో భాగంగా ఇదేనెల 26 శనివారం నుంచి 29 మంగళవారం,ఆగస్టు 2 శనివారం,5 మంగళవారం,9 శనివారం,12 మంగళవారం,16 శనివారం,19 మంగళవారం రోజులలో ప్రత్యేక ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్ సర్వీస్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శ్రీ వ్యాసరాయల వారిచే 15వ శతాబ్దంలో మురుడి, నేమకల్లు కసాపురం అను మూడు గ్రామాలలో ప్రతిష్టించబడిన శ్రీ ఆంజనేయస్వామి వార్లను శ్రావణ మాసం నందు మంగళ, శని వారాలలో ఏదైనా ఒక రోజున దర్శించి పూజించిన వారికి విశేష పుణ్యఫలాలు సిద్ధించునని ,భక్తులు కోరిన కోర్కెలు తీరునని, సిరిసంపదలతో తులతూగేదరని భక్తుల ప్రగాఢ విశ్వాసమన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణానికి 20 కిలో మీటర్లు దూరంలో ఉన్న మురడి, బొమ్మనహల్ కు 10కిలోమీటర్లు దూరంలో ఉన్న నేమకల్లు, గుంతకల్లు పట్టణమునకు 5కిలో మీటర్లు దూరంలో కసాపురం శ్రీ హనుమాన్ క్షేత్రాలు ఉన్నవిషయం తెల్సిందే నన్నారు. ఈ మూడు శ్రీ ఆంజనేయస్వామిల క్షేత్రాలను ఒకే రోజు భక్తులు దర్శించుటకు వీలుగా ఈ ప్రాంత భక్తుల కోరిక మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, మడకశిర డిపో మేనేజర్ వారి ప్రత్యేక చొరవతో మడకశిర డిపో నుండి హనుమాన్ దర్శన్ పేరిట ప్రత్యేక బస్సులు నడుపుచున్నారు. పై మూడు శ్రీ హనుమాన్ క్షేత్ర ములను దర్శించు కొనుటకు రాను పోను బస్సు ఛార్జీ ఫుల్ టికెట్ దర రూ 610/-,అర్ధ టికెట్ ధర రూ 305/- నిర్ణయించడం జరిగిందని డిఎం వివరించారు. కావునసీట్లు కోసం బుక్ చేసుకోదాల్చిన వారు ఈ క్రింది నంబర్లను సంప్రదిం చల్సిందిగా అయనతెలిపారు. నరసప్ప7382862783,అజీజ్ 7382862791, డిపో మేనేజర్9959229965లనుసంప్రదించాల్సిందిగాఅయనతెలిపారు. ఈ నెంబర్లు వారిని సంప్రదించిన యెడల టిక్కెట్లు బుక్ చేసుకుంటారన్నారు. కావున మడకశిరనియోజకవర్గం ప్రజలు ఈ సాధావకాశాన్ని సద్వినియోగం చేసుకుని శ్రీఆంజనేయస్వామికృపకుపాత్రులుకావాల్సిందిగాడిఎంరంగా బాష్యం కోరారు.

# రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితకు ఘన సన్మానం

– మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి కుటుంబ సభ్యులు



**మడకశిర,జులై 22,మనంన్యూస్:** రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగల పూడి శ్రీమతి అనితకు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చందబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సుపరి పాలన తొలిడుగు కార్యక్రమంలో భాగంగా మడకశిర నియోజక వర్గంలోని గుడిబండ,మడకశిర పట్టం లో సోమవారం చేపట్టిన సుపరిపాలన తొలిడుగు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హెూమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తో పాటు ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజులు కలసిమాజీ ఎమ్మెల్సీ నివాసం చేరుకున్న సందర్భంగాకుటుంబసభ్యులు సాంప్రదాయ బద్దంగా ఆడ పడుచుకు ఏ విదంగాగౌరవమర్యాదలుచేస్తారోఅలానే హెూ మంత్రి అనితకు పసుపు,కుంకుమ, పూలు పండ్లు, గాజులు,రైకా, తాంబూలం అందించి శాలువా కప్పి,పూలహారం వేసి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సతీమణి శ్రీమతి సిద్ధగంగమ్మ,సోదరులుమాజీ సర్పంచ్గుండుమల చంద్రప్ప,కాంట్రాక్టర్ జయప్ప, తదితరులు కుటుంబ సభ్యులు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# బాబా 100వ జయంతి వేడుకల నిర్వహణ ముందస్తు ఏర్పాట్లు



**పుట్టపర్తి జూలై 22 మనం న్యూస్** : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకల నిర్వహణ ముందస్తు ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ , టూరిజం, కల్చర్ అజయ్ జైన్ తోపాటు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా ఎస్పీ రత్న, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తదితరులు శ్రీ సత్య సాయి మందిరంలో పలు ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా తొలుత హెలిప్యాడ్ సందర్శించి పలు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. వెస్ట్ గేటు నుండి ఔటర్ రింగ్ రైడ్ వరకు పరిశీలించారు. వెస్ట్ గేటు సర్కిల్ నందు శ్రీ సత్య సాయి విగ్రహం ఏర్పాటుకు పలు సూచనలు చేశారు. శ్రీ సత్య సాయి విమానాశ్రయం దగ్గర ఉన్న జాతీయ రహదారి 44 రోడ్డు సందర్శించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అన్నారు. శిల్పారామం సందర్శించి సుందరీకరణ చేయాలని అన్నారు. చిత్రావతి రోడ్డు సందర్శించి రోడ్డు పనులు మరమ్మతులు చేయించి, మొక్కలు నాటాలని, బోటింగ్ ప్రాంతాన్ని సందర్శించి బోటింగ్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, లైటింగ్



ఏర్పాటు చేయాలని పలు సూచనలు జారీ చేశారు. శ్రీ సత్య సాయి 100వ జయంతిని పురస్కరించుకొని నవంబర్ మాసం 22,23 తేదీలలో జరిగే కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఏర్పాట్లను చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదిక్ వైద్య సేవలు పట్ల విద్యార్థులకు అవగాహన



■ డాక్టర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో వైద్య శిబిరం ■ డాక్టర్ అనురాధ

**అమరాపురం,జులై 22,మనంన్యూస్:** ఆయుర్వేదిక్ వైద్య చికిత్సతోనే మనిషి సంపూర్ణ ఆరోగ్యంనకు ఎంతగానో దోహద పడుతుందని అమరాపురం ఆయుర్వేదిక్ డిస్పెంచరీ డాక్టర్ వై.అనురాధ తెలిపారు.అమరాపురం సమీపంలోని హలుకురు వద్ద నున్న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల బాలి కల పాఠశాలలో మంగళవారం అమరాపురం ఆయుర్వేదిక్ డిస్పెంచరి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఆయుర్వేదిక్ వైద్య సేవలు,వాటి ఉప యోగాలు పట్లఅవగాహనకల్పించారు.ఆయుర్వేదిక్మందులు ఉపయోగించడం ఆరోగ్యానికి ఎంతో శ్రేయ స్కార మన్నారు.విద్యార్థులకుఅనారోగ్యంనకు గురైతే మాత్రం తప్పకుండా ఆయుర్వేదిక్ మం దులు వాడాల్సిందిగా డాక్టర్ పలు సూచ నలు, సలహాలు నిచ్చారు.విద్యార్థులకువైద్య పరీక్షలు చేసి మందులు పంపిణిచేసారు.కార్యక్రమంలోగురుకుల పాఠ శాల ప్రిన్సిపాల్శ్రీమతిఅపర్ణ,పాఠశాల ఏఎన్ఎం, అధ్యా పకబృందం,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా ధరణి 17వ వార్షికోత్సవ మహాసభ





**అనంతపురం జూలై 22 మనం న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని టింబక్టు కలెక్టివ్ చింతవనం కార్యాలయము నందు మంగళవారం ధరణి 17 వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా 2024 సం,, 2025 సంవత్సరం వార్షిక నివేదిక మరియు ఆర్థిక లావాదేవీలు గురించి ధరణి సీఈవో ఎం. మహేష్ కుమార్ ఆర్గానిక్ ప్రాజెక్టు మేనేజర్ జి. మహేష్ చదివి వినిపించారు. లావాదేవీల వివరాలు తెలుసుకున్న సభ్యులు వాటికి ఆమోదం తెలిపారు. చిరుధాన్యాలు పండించిన రైతులకు బోనస్ ఇవ్వడంతో పాటు, చిరుధాన్యాల పంటలను ధరణికి అమ్మిన రైతులకు సన్మానం చేశారు. అలాగే ధరణి చిరుధాన్యాల ఉత్పత్తులను అమ్ముతున్న రిటైలర్లకు సన్మానం చేశారు. రైతులు మరియు రిటైలర్లు వారి అనుభవాలను సభలో పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టింబక్టు కలెక్టివ్ సెక్రటరీ మేరీ మాట్లాడుతూ ధరణి వ్యాపార లావాదేవీలు పెంచుకుంటూ, పొదుపులు ఎక్కువగా పెంచు కుంటూ, అప్పులను తగ్గించుకోవలసిన అవసరం



ఉందని, వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళ్లాలని, అనుభవమున్న రైతులు, డైరెక్టర్లు ప్రస్తుతం ఉన్న రైతులకు సలహాలు సూచనలు,ఇస్తూ మార్గదర్శకులుగా ఉండాలని, చిరుధాన్యాల విలువ జోడింపు మరియు వాటి నాణ్యత , కూరగాయలు, ఆహారం లాంటి విషయాలు తెలిపారు. టింబర్ట్ కలెక్టివ్ చైర్ పర్సన్ బబ్లూగంగోలి మాట్లాడుతూ నాటి ఆవు ప్రతి రైతుకు ఉండాలని, నాటి ఆవు నెయ్యి గురించి మరియు కషాయం,ఎరువులు వినియోగాలు, బిఆర్సీ సెంటర్ ఉపయోగాలు గురించి తెలియ జేశాడు. టింబక్టు కలెక్టివ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్.సుకన్య మాట్లాడుతూ చిరుధాన్యాల పంటలు సాగు చేయాలని, కూరగా యలు అధికంగా పండించాలని తెలిపారు. ప్రకృతి వర్కింగ్ గ్రూపు నుండి శ్రీకాంత్ మాట్లాడుతూ పంటల మార్పిడి, పంటల వైవిధ్యత, ప్లాస్టిక్ నివారణ, దిబ్బ ఎరువుల ప్రాముఖ్యతగురించివివరించడంజరిగింది. పాలక వర్గసభ్యులమార్పులు,చేర్పులుఅధ్యక్షులకు సన్మానాలు,అతిథులనుఆహ్వానించడంలాంటి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎర్రోనిపల్లి పిల్లలచెక్కభజనప్రదర్శన ఎంతగానో ఆకర్షించింది.







# చంద్రన్న పాలనలో రాష్ట్రం ముందడుగు



**రాయదుర్గం జూలై 22 మనంన్యూస్ :** ప్రజలంతా సుఖ, సంతోషాలతో జీవించాలని, పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు ఎంతగానో శ్రమిస్తున్నారని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. రాయదుర్గం పట్టణంలోని 28,29 వార్డుల్లో మంగళవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల్లో తామిచ్చిన హామీల్లో... రూ.4వేలకు పెరిగిన పెన్షన్ సక్రమంగా సకాలంలో అంది స్తున్నామన్నారు. ఒక ఇంట్లో చదువుకుంటున్న పిల్లలు ఎంత మంది ఉంటే అందరికీ ఏడాదికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా రూ.10వేల కోట్లు పేదలకు అందిస్తున్నామన్నారు. కూటమి పాలనలో తమ బిడ్డలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని ప్రజలు హర్షిస్తున్నారన్నారు. ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పేరుతో ఇచ్చే డబ్బులు త్వరలోనే రైతులకు అందుతాయన్నాయి. ఆగస్టు 15 నుంచి మహిళలకు, అక్క, చెల్లెలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తొలి ఏడాదిలో ఇన్ని హామీలు అమలుచేయడంఅనేది చాలా సహసోపేతమైన చర్యలన్నారు. ఆదమ్ము, ధైర్యం ఒక చంద్రబాబుకు తప్ప మరో నాయకుడికి ఉండదనీ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చల్లని పాలనలో ప్రజలందరూ కూడా ఆనందంగా ఉన్నారన్నారు. ప్రతి నిరుపేద



కుటుంబాల్లో సంతోషంవ్యక్తమవుతోందనీఆనందం వ్యక్తపరి చారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రభాగంలోనిలపడానికిప్రభుత్వం శక్తివంచ లేకుండా పని చేస్తోందన్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా, ఏ వార్డులో పర్యటించిన ప్రజలు నిండు మనసుతో ప్రభుత్వానికి కృతజ్ఞత భావాన్ని తెలియచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, కౌన్సిలర్ బుల్లారి జ్యోతి, పద్మజ, టంకశాల హనుమంతు,ధనర్జున, మంతా సీనా, కాంబ్లీ రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# హేమావతి శ్రీ సిద్దేశ్వరస్వామి హుండీ లెక్కింపు

రూ 3 -76 లక్షలు ఆదాయం - ఇఓ నరసింహారాజు చైర్మన్ కరేగౌడ్లు



**అమరాపురం,జులై 22,మనంన్యూస్:** అమరాపురం మండలంలో ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపుద్వారా రూ 3,76,532/- ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇఓ నరసింహారాజు,ఆలయాకమిటి చైర్మన్ కె.కరేగౌడ్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి శాశ్వత హుండీలోని నగదును మంగళవారం ఉదయం లెక్కించగా 3 - 76 లక్షల చిలుకు వచ్చింద న్నారు.ఈ కార్యక్రమంలోఎండో మెంట్ అసిస్టెంట్ డెప్యూటీ కమిషనర్ కార్యాలయం కర్నూల్ జూనియర్అసిస్టెంట్మహేష్, కమిటీ సభ్యులు కుమార్స్వామి, రామచంద్ర, దేవాలయం అర్చకులు,గ్రామసస్తులు పాల్గొన్నారు.

# శ్రీ ద్యామలాంభదేవికి ప్రత్యేక పూజలు



**అమరాపురం,జులై 22,మనంన్యూస్:** కుంచిటి వక్కలిగర సోమేనళ్ళి జానకల్లు గోత్రం నకు చెందిన వారి కుల దేవత కర్నాటకలోని చిత్రదుర్గ జిల్లా, హిరే గుంటునూరు గ్రామంలో వెలసిన శ్రీ ద్యామలాంభదేవికి ఆషాడ మాసం ఆఖరి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం ప్రధాన పూజారప్ప మంజునాథ్తెలిపారు.ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకములు జరిపి,కుంంకు మార్చ నలు చేసి,ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం వినియోగించారు.దేవాలయం అభివృద్ధి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న దాసోహం చేపట్టారు.ఈ కార్యక్రమంలో కర్నాటక,ఉమ్మడి అనంతపురం జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం

**హిందూపురం జులై 22 (మనంన్యూస్):** లేపాక్షి మండలం కోడిపల్లి గ్రామ సచివాలయంలో కొన్ని సంవత్సరాలుగా ప్రజా సేవలు అందించి ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన సచివాలయ సిబ్బందికి ఘనంగా సన్మానం చేశారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంజునాథ్ ఆధ్వర్యంలో బదిలీ అయిన సచివాలయ సిబ్బందికి వీడ్కోలు పలుకుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సచివాలయ సిబ్బందికి స్వాగతం పలుకుతూ కార్యక్రమం ఏర్పాటు చేశారు, సర్పంచ్ మంజునాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పంచాయతీ ప్రజలతో పాటు నాయకులు పాల్గొని బదిలీ అయిన సిబ్బంది చేసిన సేవలను స్మరించుకుంటూ వారికి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానంచేశారు,ఇదేవిధంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిబ్బందికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు, గత వైసిపి పరిపాలనలో మాజీ సీఎం, వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో దృడ సంకల్పంతో సచివాలయవ్యవస్థను తీసుకొచ్చి తగినంత సిబ్బందిని నియమించి ప్రజలకు సేవలు అందించడం జరిగిందని గ్రామ సర్పంచ్ మంజునాథ్ పేర్కొన్నారు, కుల మత ,వర్గాలు,రాజకీయ పార్టీలకు అతీతంగా సచివాలయాల ద్వారా ప్రజలకు సేవలు అందించడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి శంకర్ రెడ్డి సోము నరసింహ వేణు, గంగప్ప మూర్తి, పాపన్న, మంజునాథ్, మల్లేష్ వసంత తదితరులు పాల్గొన్నారు.



# డివిడిబిఎస్ చిన్మయ విద్యాలయంను సందర్శించిన ఎస్‌పిఎఫ్,ఐజి

విద్యార్థులు రీల్స్‌కు దూరంగా ఉండండి – డాక్టర్ సిఎం త్రివిక్రమవర్మ



**హిందూపురం జులై 22 (మనంన్యూస్):** శ్రీ సత్య సాయి జిల్లా హిందూ పురం పట్టణంలోని డీవిడిబిఎస్ చిన్మయ విద్యాలయ పూర్వ విద్యార్థి డాక్టర్ సి ఎం త్రివిక్రమ్ వర్మ ఐపీఎస్, వారి కుటుంబ సభ్యులతో మిత్రులతో కలిసి పాత శాలను సందర్శింంచారు,చిన్మయ విద్యాలయ హిందూపుర్ పూర్వ విద్యార్థి ప్రస్తుతం ఐపీఎస్ అధికారిగా సేవలందిస్తున్న త్రివిక్రమ్ వర్మ తమ కుటుంబసభ్యులతోకలిసితమపాఠశాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల వార్షికాలు, జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ పాఠశాల మొత్తం కలిగే తిరుగుతూ తాను చదువుకున్న తరగతి గదిలో కాసేపు మిత్రులతో కలిసి కూర్చొని ఎంతో ఉల్లాసంగా గడిపారు.తాను చదువుకున్న పాఠశాల చాలా సంవత్సరాల తర్వాత చూడటం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ సందర్శన సందర్భంలో త్రివిక్రమ్ వర్మ పాత తరగతి మిత్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై పాత జ్ఞాపకాలను పునఃస్మరించుకున్నారు. పూర్వ విద్యార్థి ఐపీఎస్ స్థాయికి ఎదగడం పాఠశాలకి గర్వకారణమని వారు పేర్కొన్నారు. పాఠశాల ఆడిటోరియంలో 9 10 తరగతుల విద్యార్థులతో ఆయన కాసేపు ముచ్చటించారు, వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.విద్యార్థులు నిరంతరం చదువుపై ఏకాగ్రతను ఉంచాలని చరవాణిలకు దూరంగా ఉండాలని సామాజిక మాధ్యమాలలో వచ్చే రీల్స్ వంటి వాటికి కాస్త దూరంగా ఉండాలని అది మన పూర్తి సమయాన్ని తినేసిందని అన్నారు, చూస్తున్న కొద్ది అవి వస్తూనే ఉంటాయని వాటికి చూడడానికే పూర్తి మన సమయాన్ని కోల్పోతామని అన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ, విద్యాలయ మేనేజ్మెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

# జేసీ వ్యాఖ్యలను ఖండించిన పంచాయతీ అధికారులు

ఇన్చార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మకు వినతిపత్రం అందజేత



**అనంతపురం జులై 22 మనం న్యూస్ :** అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజ నాయుడును గురువారం పరుష పదజాలంతో దూషించిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి చేసిన అప్రజాస్వామిక వ్యాఖ్యలను మండల అభివృద్ధి అధికారులు, డిప్యూటీ మండలం అభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ కార్యదర్శులు, జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బంది, సచివాలయం సిబ్బంది తీవ్రంగా ఖండించారు. ఇంచార్జ్ కలెక్టర్ శివ నారాయణ శర్మను మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా పంచాయతీ అధికారికి మద్దతు, అండగా ఉంటామని తెలిపారు. భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరు స్వేచ్ఛ యుత వాతావరణం లో పనిచేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొవాలని కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో డిపిఓ నాగరాజ నాయుడుతో పాటు దివాకర్, ప్రభాకర్ నాయక్, విజయ కుమారి, సౌజన్య, మాధవి, వెంకట్ నాయుడు, ఆనంద్ ప్రసాద్, సదా శివ, నాగరాజు, రాష్ట్ర



అధ్యక్షులు వర్ల శంకర్, మురళి, శీనా, అరుణ్, కుళ్లాయి నాయిడు, హీదాయతుల్లా, అశోక్, ప్రవీణ్ బాబు, అశోక్ బాబు, ముత్యాల రెడ్డి, చరణ్, మల్లికార్జున తదితరులు ఉన్నారు.

# వాసవీ మాతకు ప్రత్యేక శాకాంబరి అలంకారము

**హిందూపురం జులై 22 (మనం న్యూస్):** స్థానిక పట్టణంలో ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆషాడ మాసము సందర్భముగా బుధవారము వాసవి మాతకు ప్రత్యేక శాకాంబరి అలంకారము జరుపబడును. పట్టణ ప్రజలు, ఆర్య వైశ్య సోదర, సోదరీమణులు విచ్చేసి వాసవి మాత ఆశీర్వాదము పొందాలని కోరారు. ఉదయం 11 గంటలకు మహా మంగళహారతి తదుపరి తీర్థ ప్రసాద వినియోగము ఉన్నాయన్నారు.ఉదయం 11 గంటల నుండి సాయంకాలం 7 గంటల వరకు దేవాలయము నందు వాసవిమాత దర్శనము చేసుకొన్న మహిళలకు 5 మందికి లక్కిడిప్ ద్వారా విజేతలుగా ఎన్నుకొని వారికి వాసవిమాత చీరలను ప్రసాదముగా అందించ బడునని ఈ అవకాశం మహిళలందరూ సద్వినియోగము చేసుకొనవలెనని కోరారు.రాత్రి 7-30 ని లకు మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగము గావించబడునని శ్రీ ఆర్యవైశ్య సంఘం (రి), శ్రీ ఆర్యవైశ్య యువజన సంఘం (రి),శ్రీ వాసవి మహిళా మండలి,శ్రీ వాసవి భజన బృంధం, శ్రీ కుసుమ పుత్రి మహిళా మండలి సభ్యులు కోరారు.



# రోడ్డు ప్రమాదంలో టిడిపి కార్యకర్త సతీమణి మృతి

– మట్టి ఖర్చులకు రూ 20వేలు ఆర్థిక సహాయం – ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు



**మడకశిర,జులై 22,మనంన్యూస్:** గుడిబండ మండలం, మోరుబాగల్ గ్రామం టీడీపీ బూత్ ఇన్చార్జి నాగరాజు సతీమణి అరుణ మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు మడకశిర ప్రభుత్వ అస్పత్రి చేరుకుని మృతురాలు అరుణ మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆమె పవిత్రమైన ఆత్మకు శాంతి ప్రసాదించాలని అయన దేవుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న అరుణ ప్రమాదవశాత్తు కింద పడడంతో, తలకు తీవ్రమైన దెబ్బ తగలడంతో స్థానికులు మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.దురదృష్ట వసాత్ మార్గ మధ్యలోనే అరుణతుదిశ్వాసవదిలారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హుటాహుటిన మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికిచేరుకున్నారు. ప్రమాదం జరిగినతీరుపై పోలీసుఅధికారులనుఆరాతీశారు.అరుణ పార్థీవ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. పార్టీ కార్యకర్త నాగరాజును, వారి కుటుంబసభ్యులు, బంధువులను ఓదార్చారు.తనవంతు బాధ్యతగా మట్టి ఖర్చులకు భర్త నాగరాజుకు రూ 20 వేలు ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బదిలీ ఉద్యోగులకు ఘనంగా సన్మానం



**నల్లచెరువు జులై 22 (మనంన్యూస్) :** మండల పరిధిలోని అల్లుగుండు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులు పలు మండలాలకు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా కొన్ని సంవత్సరాలుగా తమ గ్రామంలో సేవలందించినందుకు గ్రామ ప్రజలు ఉద్యోగులను పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ గ్రామంలో కొన్ని ఏళ్లుగా ఉద్యోగులు అందించే సేవలు మరువలేని ఉన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విషయంలో ఉద్యోగులు పాత్ర కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ గుప్తా,ఈ ఓ ఆర్ డి శకుంతల,ఏవో రామకృష్ణ పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వర్ రెడ్డి, విజయ్ కుమార్,మాజీ సర్పంచ్ భర్త అలి,టీచర్ సూర్య శేఖర్ రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్య విద్యార్థులకు అవసరం

బొంబాయి హై కోర్టు అడ్వకేట్ డాక్టర్ పి. కల్లూరావు పిలుపు



**హిందూపురం జులై 22 (మనంన్యూస్):** హిందూపురంలోని నింకంపల్లి రోడ్డులోనివిద్యారణ్యఅవాసఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన అవగాహన సదస్సులో బొంబాయి హై కోర్టు అడ్వకేట్ డాక్టర్ పి.కల్లూరావు విద్యార్థులకు విద్యకు సంబందించిన అనేక విషయాలు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి చిరంజీవులు విద్యతో పాటు క్రమశిక్షణ విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. అదే విదంగా తల్లితండ్రులను గురువులను పూజించాలని తెలిపారు. పరోపకారం సేవభావంతో విద్యార్థులు రాణించాలని కోరారు. విద్యావంతులు అన్ని చోట్ల పూజింపబడతారని వివరించారు. విద్య వినయే సంపన్నే బ్రహ్మహనే గని హస్తిని చిన్ని నాటి అలవాట్లు చిరుకాలముంటాయని సమాజానికి విద్యార్థులు సేవలు అందించి అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా కల్లురావుకు విద్యారణ్యఆవాసపాఠశాలయాజమాన్యంఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలోఅనురాధ రత్నయ్య, కరె రమేష్, దేవాంగం శంకరప్ప, ప్రధానాచార్యులు ఆనందకుమార్ ఆచార్య బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలను పరిశీలించిన వైద్యాధికారిణి

**నల్లచెరువు జులై 22 మనంన్యూస్:** మండల పరిధిలోని దేవరెడ్డిపల్లి ఆదర్శ పాఠశాలను మంగళవారం మండల వైద్యాధికారి అలేఖ్య పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని వంటశాలను పరిశీలించి పాఠశాల పరిశుభ్రతపై సిబ్బందికి పలు సూచనలు,సలహాలు అందజేశారు.ప్రతిరోజు వంటగదిని శుభ్రం చేసుకోవాలని వంట సిబ్బంది గోర్లను కత్తిరించుకుని శుభ్రంగా ఉండాలని వెంట్రుకలు శుభ్రంగా ముడి వేసుకోవాలని సూచించారు.వంట గదిలో వచ్చిన వ్యర్థాలను శుభ్రంగా డంపింగ్ చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు తగు ఆరోగ్య సూచనలను తెలిపారు. పాఠశాలల విద్యార్థులు ఏ విధమైన జబ్బులతో బాధపడుతున్న వెంటనే సంబంధిత వైద్యశాలలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిహెచ్ రామచంద్రారెడ్డి,ఏఎన్ఎం సరస్వతి,ఎమ్మెల్ హెచ్పి నశ్రీన్,హెల్త్ అసిస్టెంట్ ముస్తఫా,ఆశ కార్యకర్తలు ఖాదరబి,తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ మారెమ్మ దేవి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**హిందూపురం జులై 22 (మనంన్యూస్):** స్థానిక మున్సిపల్ పరిధిలోని ఆటోనగర్ భగీరథ సర్కిల్‌లో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయ 27 వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశేష భక్తుల నడమ వేదమంత్రాలతో మూలవిరాట్ మారెమ్మ విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మారెమ్మ దేవి విగ్రహానికి వివిధ రకాల పూలంకరణతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ప్రతి ఏడాది ఆషాడ మాసం ఆఖరి మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతుల మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం అనవాయతుగా ఉంది.కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని అమ్మవారికి పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదానం గావించారు.మాజీ కౌన్సిలర్ గోపాల్, రమేష్ , లింగారెడ్డి, రామప్ప, బసప్ప, హనుమంతు, మదన గోపాల్‌తో పాటు ఆటో నగర్, వీవర్స్ కాలనీ, సడ్లపల్లి ప్రాంత ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఏడి కృష్ణయ్య



**హిందూపురం జులై 22 మనంన్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం సహాయ వ్యవసాయ సంచాలకులుగా జి.కృష్ణయ్య ఈ నెల 19న హిందూపురం డివిజన్ కు బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయం తెలుసుకున్న హిందూపురం డివిజన్ పరిధిలోని హిందూపురం, లేపాక్షి ఏఓలు సురేంద్రనాయక్ ,శ్రీలతలుసోమవారం ఏడి కృష్ణయ్యను తన ఛాంబర్ లో మర్యాదపూర్వకలసి పుష్పగుచ్చాంఅందించిశుభాకాంక్షలుతెలిపారు.ఇదివరలో ఇక్కడ సమర్థవంతంగా విధులు నిర్వహించిన ఏడి జిఎం అల్తాఫ్ అలీఖాన్ అనంతపురం డివిజన్ కు బదిలీ కావడంతో ధర్మవరంలో విధులు నిర్వహిస్తున్న జి. కృష్ణయ్య హిందూపురం డివిజన్ కు బాధ్యతలు స్వీకరించారు.

# రోడ్డు ప్రమాదంలో టీడీపీ బూత్ ఇంచార్జి నాగరాజు భార్య మృతి

కుటుంబ సభ్యులను ఓదార్చిన మండల కన్వీనర్ సింగల్ విండో అధ్యక్షులు

**గుడిబండ,జులై 22,మనంన్యూస్:** గుడిబండ మండలం,మొరుబాగులు గ్రామ 80 వ బూత్ కన్వీనర్ నాగరాజు భార్య మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినవిషయం తెల్సిందే.రోడ్డు ప్రమాదంలో నాగరాజు భార్య మృతి చెందిన సమాచారం తెలుసుకున్న గుడిబండ టీడీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప,సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప,ప్రభుత్వ అస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ జిబి శివకుమార్,తదితరులు మృతురాలు స్వగ్రామం చేరుకుని మృత దేహంనకు వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆమె పవిత్రమైన ఆత్మకు శాంతి ప్రసాదించాలని వారు దేవుడిని ప్రార్థించారు.అనంతరం భర్త నాగరాజు,కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు పురుషోత్తం దంపతులు,మాజీ ఎంపీటీసీ రాజేంద్రప్పదంపతులు,మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ జయన్న, నాయకులు వీరజ్జనపల్లి హనుమంతరాయ,రవి,జయన్న,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్,గుడిబండ ఎస్సీ సెల్ శ్రీరామప్ప,తదితరులు పాల్గొన్నారు.



# రైతుల మేలు కోసం పొలం పిలుస్తుంది కార్యక్రమం



**నంబుల పూలకుంట జులై 22 మనం న్యూస్ :** మండలంల పరిధి వంకమద్ది మరియు ధనియాలు చెరువు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వి. లోకేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా రైతు రవీంద్ర సాగు చేసిన వేరుశెనగ పొలాన్ని సందర్శించి ప్రస్తుత దశలో పంట సాగు యాజమాన్యలపై అవగాహన కల్పించడం జరిగింది. ముందస్తుగా సాగుచేసిన వేరుశనగ పంట ప్రస్తుతం 45-50 రోజుల మధ్యకాలంలో ఉన్నందున పొగాకు లద్దె పురుగు యొక్క ఆనవాళ్లను పొలాల్లో గమనించడం జరిగింది. దీని నివారణకై థయోడికార్బ్ 200 గ్రా. 200లీ. నీటిలో కలిపి పిచికారి చేయాలి. లేదా రైనాక్సి ఫైర్ 50 ఎం. ఎల్ 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేయాలి లేదా విషపు ఎర ( తౌడు 5 కేజీలు o1/2 బెల్లంం క్లోరిఫైరీఫాస్ 500 ఎం.ఎల్) తయారుచేసి పొలంలో సాయంత్రం పూట సమానంగా చల్లుకోవాలి. అలాగే పొలాల్లో అక్కడక్కడ మొవ్వకుళ్ళు మరియు కాండం కుళ్ళు గమనించడం జరిగింది. ఈ తెగుళ్ల నివారణకై ముందస్తుగా విత్తనం విత్తకముందే విత్తన శుద్ధి తప్పనిసరిగాచేసుకోవాలి.వేరుశనగలోసజ్జ పంటను 7:1 నిష్పత్తిలో అంతర ఉండగా వేయాలి. విత్తిన 20 రోజుల తర్వాత తామర పురుగులను అరికట్టడానికి 400 ఎం.ఎల్ డైమిథియేట్ 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేయాలి. అలాగే పొలం గట్ల మీద ఉన్న పార్థినియం కలుపు మొక్కలను పీకి తగలబెట్టాలి. ఈ కార్యక్రమంలో భాగంగా కందులు మినీ కిట్లను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ యం. బేబీ, యం.పి.ఈ.ఓ బి. సునీత మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం



**గుత్తి రూరల్ జులై 22 (మనం న్యూస్):** గుత్తి మండల పరిధిలోని బేతపల్లి గ్రామం నందు మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది భారత పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే చట్టం. దీని ప్రకారం, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల నుండి తమకు అవసరమైన సమాచారాన్ని కోరవచ్చు. ఈ చట్టం ప్రకారం ప్రతి పౌరుడు ప్రభుత్వ కార్యాలయాల నుండి తమకు అవసరమైన సమాచారాన్ని కోరవచ్చు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత,జవాబుదారీతనంపెంపొందించడం మొదలగు కార్యక్రమాలు జరుగుతాయి అని సమాచారం కోసం అభ్యర్థన చేసిన 30 రోజులలోపు సమాధానం పొందవచ్చునిప్రభుత్వ కార్యకలాపాల లో పారదర్శకత పెంపొందుతుంది, అవినీతిని అరికట్టవచ్చు, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించవచ్చు, ప్రభుత్వ కార్యాలయాల పనితీరును మెరుగుపరచవచ్చు అని వారుతెలియజేశారు.ఈకార్యక్రమంలో అగ్రికల్చరల్ సిబ్బంది,ఆర్టికల్చర్ సిబ్బంది, సిరికల్చరల్ సిబ్బంది, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, ఇన్సూరెన్స్ కంపెనీ వారు, మండల వ్యవసాయ అధికారి ముస్తాక్ మహమ్మద్, ఎంపీటీసీ ధనుంజయ, విఏఏ హరిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు పంటలకు బలం



**కణేకల్ జూలై 22 మనం న్యూస్ :** సాగు విధానంలో కొంతమంది రైతులకు అవగాహన ఉండదు.ఏ పంటలకు ఎలాంటి జాగ్రత్తలు వహించాలో వ్యవసాయ శాస్త్ర వేత్తలు, అధికారుల సూచనలు తీసుకోరు.తోటి రైతు ఎలాంటి ఎరువులు వాడుతున్నారో తెలుసుకుని దాన్నే అనుసరిస్తారు.ఇది సరైన పద్దతి కాదు.ఒక్కో భూమికి ఒక్కో లక్షణం ఉంటుంది.అన్నింటికీ ఒకేరకమైన ఎరువులు పనికి రావు. భూ పరీక్షలు చేయిస్తే అవసరమైన ఎరువులు ఏంటో తెలుసుకోవచ్చు.ఈ నేపథ్యంలో సాగు ఖర్చు తగ్గి అధిక దిగుబడులు ఆర్జించవచ్చునని వ్యవసాయ అధికారి జగదీశ్, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి లక్ష్మి నరసింహులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని గనిగేర, బెనేకల్ గ్రామాలలో వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతులకు యాజమాన్య పద్ధతుల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం నుండి వ్యవసాయ అధికారి లక్ష్మీ నరసింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు యాజమాన్య పద్ధతుల పై పలు సూచనలు అందించారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడం జరిగినది.ఈ సీజన్‌లో రైతులు తీసుకొనవలసినటువంటి జాగ్రత్తలు మరియు వివిధ పంటలలో వ్యాపించు తెగుళ్ల,చీడపీడల యాజమాన్య పద్ధతుల గురించిరైతులకుఅవగాహనా కల్పించారు. అదేవిధంగా ఈ సీజన్ లో వేరుసెనగ వేసే ప్రతి రైతు కూడా అంతర పంటలుగా కంది, ఆముదం తప్పకుండా వేసుకోవాలన్నారు.దానివల్ల చీడపీడలు ఆశించడం తగ్గి రైతులకు పెట్టుబడి తగ్గి, ఆదాయంపొందవచ్చునిరైతులకు వివరించారు.ప్రతి రైతు కూడా మట్టి నమూనా పరీక్షలు చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు.భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వేసుకుంటే ఫలితాలు పొంది, ఆధునిక పద్ధతులతో రైతులు మంచి దిగుబడి పొందవచ్చని, సాగులో మెలకువలు పాటిస్తే సమయం, శ్రమ,డబ్బు,ఆదా ఎలా పొందవచ్చో తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మలలో 50 వైస్సార్సీపీ కుటుంబాలు జనసేనలో చేరిక



**ధర్మవరం జులై 22 మనంన్యూస్ :** ధర్మవరం మండలం తుమ్మల గ్రామానికి చెందిన మాదిరెడ్డి గారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 50 కుటుంబాల వారు మంగళవారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ధర్మవరం అభివృద్ధికి చిలకం మధుసూదన్ రెడ్డి చేస్తున్న కృషికి ఆకర్షితులై జనసేన పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వారికీ పార్టీ కండువాలు కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ధర్మవరం సంగమేశ్వరం రోడ్డు మరమ్మత్తు చేస్తామని, అర్హులైన పేదలకు పెన్షన్ మంజూరు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే అర్హులైన వారికీ ఇంటి పట్టాలు ఇప్పించి,ఇళ్లు మంజూరు చేయిస్తా మన్నారు. అర్హులైన వారందరికీ తల్లికి వందనం మంజూరు చేయిస్తామన్నారు. ఇప్పటికి తల్లికి వందనం డబ్బులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమ కాకుంటే తన దృష్టికి తెస్తే న్యాయం చేస్తామన్నారు. ధర్మవరం అభివృద్ధికి పాటుపడతానన్నారు. అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. వైస్సార్సీపీ కి కంచుకోట అయిన తుమ్మల గ్రామంలో పెద్దఎత్తున జనసేన పార్టీలో చేరడం తనకు ఆనందంగా ఉందన్నారు.జనసేన పార్టీలో చేరిన వారిలో మాదిరెడ్డి చెన్నారెడ్డి,నారాయణ రెడ్డి, చిన్న కృష్ణ రెడ్డి, నరప రెడ్డి, కేశవ రెడ్డి, రామచంద్ర రెడ్డి, చిన్న రామిరెడ్డి, శివ రెడ్డి, పాపి రెడ్డి, ఆనంద రెడ్డి, రమణ రెడ్డి, రమేష్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, రాధిక, శ్వేతా, అచ్చెమ్మ,అశ్వని,నారాయణమ్మ,కాంతమ్మ,నాగేంద్ర,మునిరెడ్డి, సూరి, రామచంద్ర, నల్లప్ప, పోతలయ్య, నారాయణ స్వామి, లక్ష్మీనారాయణ రెడ్డి, వెంకటనారాయణరెడ్డి,రమణమ్మ,పావని, గణేష్ రెడ్డి లతో పాటు బత్తలపల్లి మండలం గుమ్మళ్లకుంట గ్రామానికి చెందిన మలిరెడ్డి, వీరా రెడ్డి, సంజీవ రెడ్డి,రమణా రెడ్డి, బయప రెడ్డి తదితర 50 కుటుంబాల వారు జనసేన పార్టీలో చేరారు.

# వ్యాస జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



– మంత్రి కొల్లు రవీంద్ర కోరిన బెస్త సంఘం నాయకులు

**అనంతపురం, జులై 22 మనం న్యూస్ :** వేద వ్యాస జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జిల్లా బెస్త సేవా సంఘం నాయకులు ఎక్సైజ్, గనులు, భూగర్భ మంత్రి కొల్లు రవీంద్రను కోరారు. ఈ మేరకు ఇటీవల జిల్లా పర్యటనకు మంత్రి వచ్చిన సందర్భంగా.. రాప్తాడు ఎమ్మెల్యే సునీతమ్మ, హిందూపురం ఎంపీ పార్థసారథి సమక్షంలో జిల్లా బెస్త సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మేక చంద్రబాబు నాయకత్వంలో సంఘం నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహా పురుషులు, జాతీయ నాయకుల జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. అదే తరహాలో బెస్త కులస్తుల ఆరాధ్యుడు, వేదాల సారాన్ని సామాన్యులకు అందించిన ఆది గురువు వేదవ్యాస మహర్షి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. నగరంలోని విద్యుత్‌నగర్ సర్కిల్‌లో వేదవ్యాసుడివిగ్రహంఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని, ప్రభుత్వమే వ్యాస మహర్షి విగ్రహం ఏర్పాటు చేయాలనికోరారు. దీనికి మంత్రి సాను కూలంగా స్పందించారు. విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా బెస్త సేవా సంఘం గౌరవాధ్యక్షులు మేకా చంద్రబాబు, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ రాంప్రసాద్, ఓడిసి మాజీ ఎంపిపి ఇస్మాయిల్, బిసి సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు, టీడీపీ జిల్లా మాజీఅధికారప్రతినిధి జశ్వంత్ వ్యాస్, సింగనమల బిసి సెల్ అధ్యక్షుడు బెస్త నారాయణ స్వామి, బెస్త సంఘం నాయకులు వెంకీ, శంకర్, పేపర్ శీనా, పవన్, దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# మణురు మారెమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు

**మడకశిర,జులై 22,మనంన్యూస్:** మడకశిర మండలం,పంచాయతీ కేంద్ర మైనమణురులో మంగళవారం జరిగిన శ్రీ మారెమ్మ జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు అమ్మవారి పూజలో పాల్గొని మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు.స్థానిక టిడిపి నాయకులు ఆహ్వానం మేరకు మణురు గ్రామంలో శ్రీ మారమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీలకు నాయకులు శాలువా కప్పి,పూలమాలలువేసిఘనంగా సన్మానించారు.అనంతరం విందు భోజనంలో వారుపాల్గొన్నారు.వీరివెంటమడకశిరటిడిపి మండల కన్వీనర్ నాగరాజు,మాజీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాబు షూరిటీ,మోసం గ్యారెంటీ కార్యక్రమం

– రాష్ట్రంలో రెడ్బుక్ పాలన కొనసాగుతోంది : పట్టణ అధ్యక్షుడు నాగూర్ ఈశ్వర్ రెడ్డి,

– కూటమి నేతలు ఎన్ని అక్రమ కేసులు,అరెస్టులు నమోదు చేసినా తగ్గేదేల్యా,మాజీ ఎంఎల్ఏ వెంకట్రామిరెడ్డి





**పామిడి జూలై 22 మనం న్యూస్ :** స్థానిక మండల పరిధిలో మాజీ ఎంఎల్ఏ వెంకట్రామిరెడ్డి ఆదేశాలతో చెన్నకేశవ రెడ్డి ఆద్వర్యంలో కార్యకర్తల సమన్వయ సమావేశం అలాగే, బాబు శ్యూరిటి,మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు, వైసీపీ మాజీ ఎంఎల్ఏ గుంతకల్ నియోజక వర్గ బాధ్యుడు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ పరిపాలన కొనసాగు తోందని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులు నియంతృత్వానికి పరాకాష్టగా మారుతున్నాయన్నారు, ఈ సందర్భంగా గుంతకల్ మాజీ మున్సిపల్ చైర్మన్ నైరుతి రెడ్డి మాట్లాడుతూ అక్రమ మద్యంకేసులో మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం కక్ష సాధింపు చర్యలో భాగమేనని,రాష్ట్రంలో లేని లిక్కర్ కేసును సృష్టించి అనంతపురం రీజినల్ కోఆర్డినేటర్, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును రాష్ట్రమంతటా ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నారని ఆమె అన్నారు,జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన కాకుండా అరాచక పాలన నడుస్తుందని ఆయన అన్నారు, జిల్లా అర్గనజేషన్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు భయపడేది లేదని న్యాయమే గెలుస్తుందని, వైసిపి పాలనలో నూతన విధానంతో ప్రభుత్వమే మద్యం షాపులు నిర్వహించినప్పుడు అవినీతి ఎలా జరుగుతుందని,రెడ్ బుక్కు రాజ్యాంగానికి భయపడే ధోరణిలో వైసీపీ శ్రేణులు లేరని, ఇప్పటికైనా కూటమి నాయకులు ఇలాంటివి మానుకుని ప్రజాసేవపై దృష్టిసారించాలని ఆయన అన్నారు , పట్టణ అధ్యక్షుడు నాగూరు ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తమ అసమర్థతను కప్పి పుచ్చుకునేందుకే వైసిపి శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన అన్నారు, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ కూటమి ప్రభుత్వం ఒక రాక్షస క్రీడను ప్రారంభించిందని,ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన చంద్రబాబునాయుడు వాటిని పక్కన పెట్టిరెడ్‌బుక్‌రాజ్యాంగంపేరిటకుట్రలకుతెరలేవుతున్నారని,పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా మిథున్రెడ్డిని రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ఆక్రమ అరెస్టులు చేశారని ఆయన విమర్శిం చారు. కూటమి నేతలు ఎన్ని అక్రమ కేసులు నమోదు చేసినా వైసిపి శ్రేణులు భయ పడరని నిర్దోషిగా మిథున్రెడ్డిభయటకువస్తారని,రాష్ట్రంలోకూటమిప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలను ప్రజాస్వామ్యబద్ధంగా దీటుగా ఎదుర్కొంటామని వారన్నారు,ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు,

# రాష్ట్ర స్వకుల సాలి సంఘము గౌరవ అధ్యక్షులుగా జూజారె నాగరాజు



**అనంతపురం జులై 22 మనంన్యూస్ ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వకుల సాలి సంఘం గౌరవ అధ్యక్షులుగా ధర్మవరం పట్టణానికి చెందిన జూజారే నాగరాజు నియమితులయ్యారు. వెనుక బడిన కులాలలో ఒకటైన ఛత్రపతి శివాజీ మహారాజ్ వంశానికి చెందిన స్వకుల సాలి కులస్తుల సమావేశం మంగళవారం అనంతపురంలోని అంభా భవానీ కల్యాణ మండపంలో జరిగింది. ధర్మవరానికి చెందిన జూజారె నాగరాజును రాష్ట్ర గౌరవ అధ్య క్షులుగా ఎన్నుకున్నారు. నాగరాజును రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా జిల్లా కమిటీ సభ్యులు జూజారె సురేష్ ప్రతిపాదించారు.ఈ ప్రతిపాదనను రాష్ట్ర అధ్య క్షులు కాంలే నగేష్, జిల్లా అధ్యక్షులు సరోదేరాజేంద్రప్రసాద్‌లుతీర్మానంచేసారు.ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన జుజారె నాగరాజును, ధర్మవరం స్వకులసాలి సంఘము నేతలు సరోదే కృష్ణమూర్తి, జిందే శివశంకర్, సరోదే భుజంగ రావు, కాంలే లక్ష్మణ్, చిల్లాలేనాగరాజు, జుజారె ఈశ్వర్, జయప్రకాశ్ తదితరులు అభినందించారు.

# గుండువారిపల్లెలో బంగారు కుటుంబాలపై గ్రామసభ

**ఆమడగూరు , జూలై 22 మనంన్యూస్** : మండల పరిధిలోని గుండు వారి పల్లి గ్రామంలో మంగళవారం బంగారు కుటుంబాలపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రామనాథరెడ్డి, ఎంపీడీవో మునేప్ప లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి బంగారు కుటుంబాలను గుర్తించిందన్నారు. బంగారు కుటుంబాలు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు గ్రామ సభ ద్వారా ఆ కుటుంబాలను గ్రామంలో చదివి వినిపించి వారికి దిశ దశ మార్గదర్శకలను అధికారులు ఆ కుటుంబాలకు అవగాహన కల్పించారు. అనంతరం గుర్తించిన బంగారు కుటుంబాలను గ్రామాలకు మార్గదర్శకులు గా మెలగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ మోహన్ రెడ్డి, పంచాయతి కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు



# కొత్త చెరువులో వింత వర్షం

– గంధపు వర్షం కురిసిన అరుదైన సంఘటన – నీళ్లలోకి ఇళ్ళ మీదకి దోశ పిండిలో సైతం పడి కలర్ మారిన దృశ్యం

– బెంగళూరు నుంచి వచ్చి గంధం సేకరించిన గురూజీలు – ఇది ప్రకృతి వైపరీత్యమా?! లేదా గ్రామ దేవత మహత్యమా?!



**అనంతపురము,జులై 22,మనం బ్యూరో:** శ్రీసత్యసాయి జిల్లా,పుట్టపర్తి నియోజకవర్గం, మండల కేంద్రమైన కొత్త చెరువులో సోమవారం వింత వర్షం,గంధపు వర్షం కురిసిన అరుదైన సంఘటన చోటు చేసుకుంది.స్థానికులు అందించిన సమా చారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సోమ వారం సాయంత్రం 6గంటల సమయంలో కొత్త చెరువులో గ్రామ దేవత అయిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం పరిసర ప్రాంతంలో ఆకస్మాత్తుగా దాదాపుగా ఎకర స్థలంలో గంధపు వర్షం కురిసింది.ఆ ప్రాంతమంతా సుగంధ బరితంగా మారిపోయిందని ప్రజలు వివరించారు. అయినను ప్రజలకు అర్థం కాలేదన్నారు.అదే ప్రాంతంలో దోశ పిండి ఆడిస్తున్న మహిళా దోశ పిండి కలర్ మారుతోందని వర్షంలో ఏదో పడు తుందని గుర్తు చేసిందన్నారు. దాంతో పరిశీలించిన ఆ ప్రాంతం ప్రజలు ఆ గంధం సువాసనకు నివ్వరు పోయా రన్నారు. ఇది వాతావరణంలో తయారవుతుందా, లేదా గ్రామ దేవత మహత్యమా ?!! అంటూ ప్రజలు అయోమయంలో పడిపోయారు. విషయం తెలుసుకున్న కొంతమంది బెంగుళూరు నుంచి గురూజీలు సైతం వచ్చి గంధాన్ని సేకరించి తీసుకువెళ్లారు. దీనిపై ప్రభుత్వం వాతావరణ శాఖ పరిశీలించి నిగ్గు తేల్చాలని ఇంటర్నేషనల్ హ్యూ మన్ రైట్స్ కమిషన్ ఇండియా సీనియర్ సెక్రటరీ డాక్టర్ భాస్కర్ నాయుడు కోరారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇలాంటి అరుదైన సంఘటనలు అప్పుడప్పుడు జరుగుతా యని ప్రకృతి, భగవంతుడిపై ప్రజలకు విశ్వాసాలు పెంచేలాగా కొన్నిచర్యలుజరుగుతాయనిఆయన తెలియజేశారు. ఆ గంధాన్ని వాసన చూసి వారు నివ్వర పోయారు. ఇప్పటికీ అక్కడక్కడ ఆ గంధపు చినుకుల వర్షపు బొట్లు కనిపిస్తూనే ఉందని కొత్తచె రువు ప్రజలు ద్వారా తెల్సింది.ఈ వింత సంఘటన పట్ల బెంగళూరు నుంచి పలువురు గురూజీలు వచ్చి గంధంనుసేకరించడం జరిగిందన్నారు.ఇది ప్రకృతి వైపరి త్యామా?లేదా గ్రామ దేవత మహత్యమా అంటూ ఆ ప్రాంత ప్రజలు ఆశ్చర్య పోతున్నామని వివరించారు.తమ జీవితంలో ఎప్పుడు కూడా ఇలాంటి వింత సంఘటన చూడలేదని కొత్త చెరువు ప్రజలు వివరించడం విశేషం.

